


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

ఆదివారం 14 ఏప్రిల్ 2024 పేజీలు 8

సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో...

# సొంత గూటికి... పులమామిడి రాజు..!





## హస్తం గూటికి సంగారెడ్డి బీజేపీ ఇంచార్జ్ పులిమామిడి రాజు

- పాల్గొన్న ఇంచార్జ్ మంత్రివర్యులు కొండా సురేఖ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఎంపీ అభ్యర్థి నీలం మధు.
- ఎంపీ అభ్యర్థి నీలం మధుతో కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ దీపాదాస్ మున్షి గారిని కలిసిన పులిమామిడి రాజు

వివరాలు 2లో

# కాంగ్రెస్ బిజెపి రహస్య ఒప్పందాలు..!

16న చౌటకూర్‌లో మాజీసీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలి
మంత్రి కొండా సురేఖ తనపై చేసిన ఆరోపణలు అవాస్తవం

## : ఎమ్మెల్యే సునీత రెడ్డి



నర్సాపూర్ సూర్య మెజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సన్నాక సమావేశంలో మంత్రి కొండా సురేఖ తనపై చేసిన ఆరోపణలు అవాస్తవమని ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. శనివారం ఆమె నర్సాపూర్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు తను కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన సమయంలో పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశానని అన్నారు. తనకు ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసి అవమానపరిచిన తర్వాతే తను బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. తను బిఆర్ఎస్ పార్టీలో చేరిన సమయంలో ఎటువంటి పార్టీ పదవి కూడా లేదని అన్నారు. మంత్రి కొండ సురేఖ తనను విమర్శించే ముందు ఆమె ఎన్ని పార్టీలు మారారో ఆత్మ విమర్శన చేసుకోవాలని అన్నారు.

వివరాలు 2లో

# అక్రమ ఫైనాన్స్ వ్యాపారులపై పోలీసుల దాడులు

- జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో దాడులు.
- 38 కేసులు నమోదు.
- సీజ్ చేసిన డబ్బులు,1,21,27,120.
- 490 డాక్యుమెంట్లు స్వాధీనం.
- 13 కేజీల సిల్వర్.
- 70 తులాల బంగారు ఆభరణాలు.



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సిపి అనూరాధ హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతితో చట్టపరమైన నిబంధనలకు లోబడి ఫైనాన్స్ నిర్వహించాలని సూచించారు. జిల్లాలో అనుమతులు లేకుండా, అక్రమ వడ్డీ వ్యాపారం, ఫైనాన్స్ నిర్వహిస్తున్న వారిపై శనివారం రోజున జిల్లా వ్యాప్తంగా పోలీసులు 24 టీమ్ ల గా ఏర్పడి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అక్రమ వడ్డీ వ్యాపారాం,ఫైనాన్స్ నిర్వహిస్తున్న 38 కేసులు నమోదు, సీజ్ చేసిన డబ్బులు,1,21,27,120/-490 డాక్యుమెంట్లు స్వాధీనం.,13 కేజీల సిల్వర్, 70 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని అన్నారు.

వివరాలు 2లో

## వాతావరణ సముతుల్యతతో ఆకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని రక్షణ కల్పించాలి

- కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరమే రవాణా చేయాలి.
- మిల్లర్లు సిఎంఆర్ డెలివరీ వేగవంతం చేయాలి.
- దాన్యం కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్స్ ను ఆకస్మికంగా పరిశీలించిన అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు.



వివరాలు 4లో

# కారుకు కలిసొచ్చేనా..?

-కారు దిగుతున్న నేతలు
-వెంకట్ రామ్ రెడ్డి పై వ్యతిరేక పవనాలు
-టికెట్ కేటాయింపు పై నాయకుల అసంతృప్తి
-ముంపుబాధితులను ఎలా మెప్పిస్తారో
-కీలకం కానున్న ముంపు బాధితుల ఓట్లు
-వెంకట్ రామిరెడ్డికి అనేక సవాళ్లు...?

వివరాలు 5లో

# సొంత గూటికి... పులమామిడి రాజు..!



మొదటిపేజీ తరువాయి...

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : ఎన్నికల వేళ భారతీయ జనతా పార్టీకి మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్ లో గట్టి షాక్ తగిలింది. ఆ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ పులి మామిడి రాజు హస్తం గూటికి చేరారు. ఈ మేరకు ఆయన శనివారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ తో కలిసి చేరుకున్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి పులి మామిడి రాజుకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాగా సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు ఆకర్షితులై పార్టీలోకి వచ్చేవారికి వెల్కమ్ చెబుతుందన్నారు. బిజెపి నుంచి కాంగ్రెస్ లో చేరిన పులి మామిడి రాజును సీఎం అభినందించారు.

## దీపాదాస్ మున్షీతో భేటీ..

అంతకుముందు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ తో కలిసి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి దీపాదాస్ మున్షి గారిని హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో కలిశారు. కొద్దిసేపు ఆమె పార్టీ వ్యవహారాలపై నీలం మధు, పులి మామిడి రాజుతో చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి నీలం మధు సమక్షంలో పులి మామిడి రాజుకు దీపాదాస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ డిసిసి అధ్యక్షులు రోహిన్ రెడ్డి ఉన్నారు, గత అసెంబ్లీ ఎన్నికలలో సంగారెడ్డి నియోజకవర్గ బిజెపి అభ్యర్థిగా బరిలో నిలిచిన పులి మామిడి రాజు ఈ ఎంపీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలోకి రావడంతో ఆ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇట్టి కార్యక్రమంలో నల్ల సాయి కిరణ్, సోమశంకర్ పిట్టల రమేష్, వై ప్రభాకర్, సజ్జి బై తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బిజెపి రహస్య ఒప్పందాలు..!

## : ఎమ్మెల్యే సునీత రెడ్డి

మొదటిపేజీ తరువాయి...

బి ఆర్ ఎస్ పార్టీకి ఓటు వేస్తే బిజెపి పార్టీకి వేసినట్లు అని కాంగ్రెస్ నాయకులు విమర్శించడం తగదన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీ లు రహస్య ఒప్పందాలు పెట్టుకున్నాయని అందువల్లే కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు కొన్ని స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓడిపోయిన అభ్యర్థిని తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యే అని చెప్పుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈనెల 16న చౌటకూర్ లో మాజీముఖ్యమంత్రి కేసీఆర్ భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ బహిరంగ సభకు నర్సాపూర్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నహీముద్దీన్, మండల పార్టీ అధ్యక్షులు భోగచంద్రశేఖర్, నాయకులు సత్యం గౌడ్, సూరారం నరసింహులు, ఆంజనేయులు గౌడ్, కొన్యాల నరసింహారెడ్డి, రింగుల ప్రసాద్, కొండి కుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలోకి పలువురు యువకులు చేరిక

పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్ . పెద్ద శంకరంపేట మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు శనివారం మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్ ఆధ్వర్యంలో పేట బిజెపి కార్యాలయంలో బిజెపి పార్టీలో చేరారు.. ఈ సందర్భంగా కోణం విఠల్ మాట్లాడుతూ జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ గెలుపొందడం ఖాయం అన్నారు.. గ్రామాలలో ఇంటింటికి బిజెపి నాయకులు కార్యకర్తలు తిరుగుతూ బీబీ పార్టీలు గెలిపించాలని పిలుపునిచ్చారు.. ఆరేపల్లి గ్రామానికి చెందిన అనిల్ రావు.. పర్వయ్య .. దేవయ్య లక్ష్మణ్ దత్తు శివకుమార్ శ్రీకాంత్.. తదితరులు బిజెపిలో చేరారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మంగళ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# రూ. 4. 50 లక్షల నగదు పట్టివేత

పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : 161 జాతీయ రహదారిలో పెద్దశంకరంపేట మండలం కోలపల్లి చెక్పోస్టు వద్ద శనివారం రూ.4.50 లక్షల నగదును స్థానిక పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అల్లాదుర్గం సీఐ రేణుక, ఎస్సై శంకర్లు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా మహారాష్ట్రలోని నాందేడ్కు చెందిన ఇన్నోవా వాహనం గల వ్యక్తి హైద్రాబాద్ వైపు వెళ్తుండగా తనిఖీలో ఈ నగదు పట్టుబడ్డాయి. ఈ నగదుకు సంబంధించిన ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో వీటిని జప్తు చేసి సంగారెడ్డి గ్రీవెన్స్ సెల్కు డిపాజిట్ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ।



# అమ్మ దయతో అన్నింటా శుభం జరగాలి

## –మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు

సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: అమ్మ దయతో అన్నింటా శుభం జరగాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. శనివారం సిద్దిపేట రూరల్ మండలం చింత మడక గ్రామం లో జరుగతున్న పెద్దమ్మ దేవాలయ వార్షికోత్సవం లో ఆయన పాల్గొని అమ్మవారి కి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో అమ్మ దయ దీవెన లతో మనం చేసే కార్యం సఫలం కావాలని, చింత మడక గ్రామ ప్రజలకు అన్నింటా శుభం చేకూరాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కుల సంఘు ప్రతినిధులు, గ్రామస్తులు హరీశ్ రావు ను సన్మానించారు. అక్కడినుండి సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడ్ గ్రామం లో జరిగే పోచమ్మ కల్యాణ మహోత్సవం లో పాల్గొని అమ్మవారి కి పూజలు నిర్వహించారు. అంతకుముందు సిద్దిపేట నియోజకవర్గం లోని నంగునూర్ మండలం తిమ్మాయ్ పల్లి గ్రామం లో మహంకాళి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ, బాషాయ్ గూడెం లో ని పోచమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం లో ఆయన పాల్గోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.



# అక్రమ ఫైనాన్స్ వ్యాపారులపై పోలీసుల దాడులు

మొదటిపేజీ తరువాయి...

ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకొని వడ్డీలకు డబ్బులు ఇచ్చి వారి నుండి అధిక వడ్డీ వసూలు చేసే వ్యాపారులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు తమకున్న ఉన్న అత్యవసర ఆర్థిక పరిస్థితి, తాత్కాలిక అవసరాల కోసం అధిక మొతంలో అవసరాలకు మించి అధిక వడ్డీలకు అప్పు చేసి ఆతరువాత అప్పులు ,అధిక వడ్డీలు చెల్లించలేక ఆత్మహత్యలకుపాల్పడి తమ కుటుంబాలను విచ్ఛిన్నం చేసి ఇబ్బందులకు గురి చేయవద్దు సూచించారు. ప్రభుత్వ అనుమతితో చట్టపరమైన పద్దతులలో ఫైనాన్స్ నిర్వహించే వారిని మాత్రమే నమ్మాలని ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకపోయిన అక్రమ ఫైనాన్సు వ్యాపారం నడిపేవారి వివరాలు సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ వాట్సాప్ నెంబర్ 8712667100, సమాచారం ఇవ్వొచ్చు అలాగే స్థానిక పోలీసు వారికి , లేదా డయల్100 కు పిర్యాదు చేయాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు సమగ్ర విచారణ చేసి ప్రజలకు బాధితులకు న్యాయం చేయడం లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు. జిల్లాలో చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలను నిర్వహించే వారిపై ఉక్కు పాదంతో అణచివేస్తామని తెలిపారు.

అప్పు తీసుకోవడం,ఇవ్వడం నేరం కాదు కానీ ఆర్ బి ఐ నియమ నిబంధనలు,తెలంగాణా మని లెండింగ్ చట్టంలోని నిబంధనల ప్రకారం చట్ట బద్ధంగా ఎవరైనా లైసెన్స్ తొ అప్పులు ఇవ్వవచ్చు, తీసుకోవచ్చు.కాని చట్ట విరుద్ధంగా, అధిక వడ్డీ రేట్లతో సామాన్యుల పై దౌర్జన్యం చేసే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## పార్లమెంటు ఎన్నికల్లో మల్కాజ్‌గిరిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి : సీఎం రేవంత్ రెడ్డి

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మల్కాజ్గిరిలోలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ముందుకు సాగి,అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి మోయిజ్ కు సూచించారు. శనివారం ఎండి మోయిస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ముఖ్యమంత్రి సూచించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు. అనంతరం మోయిజ్ మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అడ్డా అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహించినటువంటి మల్కాజ్గిరి సీటుపై కాంగ్రెస్ జెండా ఎగరేసేంతవరకు నిద్రపోయేది లేదన్నారు. ఊహించని విధంగా సునీత మహేందర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని మొయిజ్ ధీమా వ్యక్తం చేశారు.



## దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే బీజేపీని గెలిపించాలి : రవికుమార్ యాదవ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :భారతదేశం అన్ని విధాలుగా అభివృాఎద్ధి చెందాలంటే బిజెపి పార్టీని గెలిపించి మూడవసారి ప్రధాన నరేంద్ర మోడీ కావాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మారబోయిన రవికుమార్ యాదవ్ అన్నారు. హైదర్ నగర్ డివిజన్లో రవి కుమార్ యాదవ్ నేతృాఎత్వంలో కాలనీలో తిరుగుతూ మోడీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ ఈ దేశానికి మళ్ళీ మోడీ వస్తే ప్రపంచంలో నెంబర్ వన్ స్థానానికి వెళుతుందని ఓటర్లను కలుస్తూ భారతీయ జనతా పార్టీకి ఓటు వేయాలని డివిజన్ నాయకులు కలసి పాదయాత్ర చేశారు. ఈసందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే, అది మూసీ నదిలో వేసినట్టేనని తెలిపారు. దేశ ప్రజల కోసం అహర్నిషలు కష్టపడుతున్న మహోన్నతమైన వ్యక్తి నరేంద్రమోదీ అని ఆయన కొనియాడారు. మూడోసారి నరేంద్రమోదీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. దేశం కోసం.. పిల్లల భవిష్యత్తు కోసం ఓటు వేయాలని సూచించారు. నరేంద్ర మోడీ ప్రధాని అయ్యాక దేశంలో ఉగ్రదాడులు లేవు.. మత ఘర్షణలు లేవు అన్నారు. కేసీఆర్ కుటుంబం మాత్రం పదేళ్లలో రాష్ట్రాన్ని లూటీ చేసిందని ఆరోపించారు. ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని ప్రజలు ఈసారి మోడీకి ఓటు వేయాలని నిర్ణయించుకున్నారని అని అన్నారు. అదేవిధంగా రంజిత్ రెడ్డి ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలకు వెళ్తాడని తన వ్యాపారాల కోసమే పార్టీలు మారుతాడని చేవెళ్ల పార్లమెంటుకు పార్లమెంట్ మెంబర్ గా ఉండి ఒరగబెట్టింది ఏమీ లేదని ఎద్దేవ చేశారు. చేవెళ్లే పార్లమెంటు బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నవీన్, కృాఎష్ణంరాజు , రవీందర్ రావు, చారి , జిల్లా అధికార ప్రతినిధి బొల్లెపల్లి సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష ఓట్ల మెజార్టీతో కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయం : వీరు యాదవ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, రానున్న పార్లమెంటు ఎన్నికల్లో చేవెళ్లే పార్లమెంటు భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి లక్ష ఓట్ల మెజారిటీతో గెలువు ఖాయమని శేరిలింగంపల్లి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ యువ నాయకులు వీరు యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి రవికుమార్ యాదవ్ పిలువుమేరకు వీరు యాదవ్ హైదర్ నగర్ డివిజన్లో ఇంటింటికి తిరిగి భారతీయ జనతా పార్టీ కరపత్రాలు పంచుతూ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వీరు యాదవ్ మాట్లాడుతూకరోనా వచ్చినప్పుడు మన ప్రాణాలు కాపాడిన మహానుభావుడు మోదీ అని.. కరోనా సమయంలో ఉచితంగా వ్యాక్సిన్ ఇచ్చారన్నారు. కరోనా సమయంలో ఈ రోజు వరకు ఉచిత బియ్యం ఇచ్చారని చెప్పారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘ్నత బిజెపి ప్రభుత్వమే అన్నారు. ముస్లిం బిడ్డలకు మోదీ అండగా నిలిచి.. ట్రిపుల్ తలాక్ రద్దు చేశారని అంటూ ముస్లిం ఆడబిడ్డల మీద కత్తిలాగా ట్రిపుల్ తలాక్ ఉండేదన్నారు. మళ్లీ ముస్లిం మహిళలను ప్రమాదంలోకి నెట్టాలని కాంగ్రెస్ చూస్తోందని ఆయన ఆరోపించారు. 500 ఏళ్ల నుంచి రామ జన్మభూమి నిర్మాణం హిందువుల కలగా ఉండేదని.. మోదీ హయాంలోనే రామ మందిర నిర్మాణం సాకారం అయ్యిందన్నారు. ఎయిర్‌పోర్టులు, వ్యవసాయ రంగం, రైల్వే ఇలా ప్రతి రంగం అభివృాఎద్ధి చెందిందన్నారు. చిన్న చిన్న వ్యాపారులు చేసుకునే వారికి మోడీ లోన్స్ ఇస్తున్నారని.. దేశాన్ని అన్ని రకాలుగా అభివృాఎద్ధి చేసి.. ప్రపంచంలో దేశ గౌరవాన్ని పెంచారని చెప్పారు. మూడో సారి మళ్లీ మోడీనే ప్రధాని కాబోతున్నారని స్పష్టం చేశారు.కాంగ్రెస్ అంటేనే వెన్నుపోటు పార్టీ అని తెలిపారు. దేశంలో స్థిరమైన పాలన కోసం బీజేపీని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కర్ఫ్యూలు, మతకలహాలే ఉంటాయని అన్నారు. దేశంలో కాంగ్రెస్ చేయని కుంభకోణం లేదని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.

## బీఆర్ఎస్ జవహర్‌నగర్ కార్పోరేషన్ మహిళాధ్యక్షురాలిగా గున్న సంధ్యా



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః బీఆర్ఎస్ జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలిగా అంబేద్కర్‌నగర్‌కు చెందిన గున్న సంధ్యా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సమక్షంలో ప్రకటించారు. ఈమేరకు అధ్యక్షులు భాషవోని కొండల్‌ముదిరాజ్ చేతుల మీదుగా నియామకపత్రాన్ని గున్న సంధ్యా అందుకున్నారు. పార్టీ మహిళలు, కార్యకర్తలు అమెకు శాలువ కప్పిసన్మానించారు. తనపై నమ్మకం ఉంచి మహిళా అధ్యక్షురాలిగా నియమించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి జహంగీర్, నియోజకవర్గ ఇంచార్జి మహేందర్‌రెడ్డి, అధ్యక్షులు కొండల్‌ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి మహేష్‌గుప్త తదితరులకు గున్న సంధ్యా కృతజ్ఞతలు తెలిపారు.

## బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుగా భోజిరెడ్డి



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా సంఘసేవకులు, ఇటీవల బీజేపీ లో చేరిన కడిగారి భోజిరెడ్డి ని నియమిస్తూ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు డా.ఎన్.గౌతమ్ రావు ఆదేశాలు జరిజేశారు. దీనికి సంబంధించి అపాయింట్మెంట్ లెటర్ శనివారం అందజేశారు. భోజిరెడ్డి ఖైరతాబాద్ ఎంఎల్ఏ దానం నాగేందర్ బాల్య మిత్రుడు గా అందరికి సుపరిచితులే, జూబ్లీహిల్స్ డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గా వ్యవహరించి ఖైరతాబాద్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ బలోపేతం అవ్వడానికి కృాఎషి చేశారు. వివాద రహితుడిగా, ఆధ్యాత్మిక వేత్తగా, సంఘ సేవకులుగా పేరుగాంచిన భోజిరెడ్డి రెండు రోజుల క్రితం వారి అనుచరులు తో ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు చింతల రామచంద్ర రెడ్డి సమక్షం లో బిజెపిలో చేరారు. తనకు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా అవకాశం కలిపించడానికి కృాఎషి చేసిన చింతల రామచంద్ర రెడ్డి కి, జిల్లా అధ్యక్షులు డా.ఎన్.గౌతమ్ రావు కి, ఇతర బీజేపీ శ్రేణులకు, జుబ్లీహిల్స్ బిజెపి నాయకులకు భోజిరెడ్డి కృాఎతజ్ఞతలు తెలిపారు.



కాప్రా, మేజర్ న్యూస్ : కాప్రా డివిజన్ చంద్రపూరి కాలనీ ఎక్స్ టెన్షన్ లో సీసీ కెమేరాల ఓపెనింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి పాల్గొని కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లడుతూ దుకాణాలు, కార్యాలయాల వద్దే కాకుండా ఇంటి వద్ద, కాలనీ లలో కూడా సీసీ కెమెరాలను అమర్చుకోవడం ఎంతో ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ –కొత్త రామారావు,బిఆర్ఎస్ నాయకులు బైరీ నవీన్ గౌడ్, కాలనీ ప్రెసెడెంట్ సంతోష్,జనరల్ సెక్రటరి శ్రీను పాల్గోన్నారు



కాప్రా, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ మల్కాజ్గిరి నియోజకవర్గం అభ్యర్థి ఈటల రాజేందర్ ని గెలిపించాలని కోరుతూ చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ లోని వివిధ కాలనీలో బస్తీలలో పార్టీ నాయకులు ఇంటికి ప్రచారం నిర్వహించారు. .ఈ సందర్భంగా కేంద్రంలో మరొకసారి నరేంద్ర మోడీ ప్రభుత్వమే వస్తుందని కేంద్రంలో మోడీ ఉంటేనే ఉంటేనే దేశం సుభిక్షంగా అభివృాఎద్ధి పథంలో సాగుతుందని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు డి. నాదం, రైల్వే బోర్డు సభ్యులు .లక్ష్మణ్ గౌడ, తాళ్ల ఆనంద్ గౌడ్ రేగొండ వెంకటేశ్వర్లు సహదే గౌడ్ గణేష్ గౌడ్ బ్రహ్మచారి రతన్ వురం వెంకటేశ్వర్లు వి రాంబాబు దయానంద్ రమేష్ చౌదరి మహిళా నాయకురాలు నాగమణి చంద్రకళ జ్యోతి రెడ్డి కళావతి దాత్రి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# చంద్రాయణ్‌గుట్ట నియోజకవర్గంలో పర్యటించిన బి.జె.పి.హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి కె.మాధవి లత

అబిడ్స్ జోన్,మేజర్ న్యూస్ః బి.జె.పి.హైదరాబాద్ లోక్‌సభ అభ్యర్థి కె. మాధవి లత శనివారం చాంద్రాయణ్‌గుట్ట నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మొదట బంగారు మైసమ్మ ఆలయంవద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి,బస్తీల్లో పాదయాత్ర చేసి,ఓటర్లను కల్సి వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బి.జె.పి. పార్టీ గుర్తుకే ఓటువేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె చంద్రాయణ్‌గుట్ట, ఉప్పుగూడ,లలితాబాగ్ డివిజన్లలో పాదయాత్ర నిర్వహించారు. అనంతరం ఆమె స్థానికులనుద్దేశించి మాట్లాడుతూ వచ్చే ఎన్నికలు మజ్లీస్ పార్టీకి చివరి ఎన్నికలని,ఈ ఎన్నికల్లో మజ్లీస్ పార్టీకి ఓటమి తప్పదని ఆమె జోస్యం పలికారు.



# వాతావరణ సముతుల్యతతో అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని రక్షణ కల్పించాలి

- కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరమే రవాణా చేయాలి.
- మిల్లర్లు సిఎంఆర్ డెలివరీ వేగవంతం చేయాలి.
- దాన్యం కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్స్ ను ఆకస్మికంగా పరిశీలించిన అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు.







మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; వాతావరణ సమతుల్యతతో వర్షాభావ పరిస్థితి నేపద్యంలో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని రక్షణ చర్యలు చేపట్టాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రవాణా చేయాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. శనివారం రోజున అదనపు కలెక్టర్ రెవిన్యూ నార్సింగ్ పిఎ.సి.ఎస్, ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను, రామాయంపేట మండలం కోనాపూర్ సాయి గీత, నాగేంద్ర రైస్ మిల్స్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై నిర్వాహకులకు తగు ఆదేశాలు జారీ చేస్తూ వాతావరణ సమతుల్యత ఆకాల వర్షాలతో రైతులు తాము కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించడానికి తీసుకువస్తారని కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రవాణా చేయాలని నిల్వ ఉన్న ధాన్యానికి టార్పలిన్స్ తో రక్షణ కల్పించాలని, అకాల వర్షాలతో ధాన్యం తడవకూడదని చెప్పారు.కొనుగోలు కేంద్రం నిర్వాహకులు నిబంధనలకు లోబడి నడుచుకోవాలని లేని పక్షంలో వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాలు ముందుగానే ఏర్పాటు చేయడం పై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.అనంతరం రైస్ మిల్స్ ను పరిశీలించి సీఎంఆర్ డెలివరీ వేగవంతం చేయాలని మిల్లర్స్ వారికి ఇచ్చిన టార్గెట్ కనుగుణంగా బియ్యం లోడ్ చేసినవి రవాణా చేయాలని ,రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మరావు,రైస్ మిల్లర్స్ యజమాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# బూర నర్సయ్యగౌడ్ పై మాజీ ఎమ్మెల్సీ విమర్శలు తగవు



మద్దూర్/మేజర్ న్యూస్ : భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ పై మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం చేసిన విమర్శలు అర్థరహితమని బిజెపి జిల్లా కార్యదర్శి రేబర్తి గ్రామ ఎంపిటిసి కురెళ్ళ రాజు గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం మద్దూరు మండల కేంద్రంలోని తాజ్ మహల్ గార్డెన్ లో బిజెపి మద్దూరు మండల అధ్యక్షులు నలుసాని భాస్కర్ రెడ్డి అధ్యక్షతనగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి తో కలిసి జిల్లా ప్రధాన కార్యదర్శి కూరెళ్ళ రాజు గౌడ్ మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంపీగా బూర నర్సయ్య గౌడ్ ఎంతో కృషి చేసినట్లు ఆయన తెలిపారు. గీత కార్మికుల అభ్యున్నతి కోసం పోరా నరసయ్య అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు పూర్తి చేశారు. మరోసారి బూర నర్సయ్య పై చిల్లర మల్లర విమర్శలు చేస్తే సహించేది లేదని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు బూరుగు సురేష్ గౌడ్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఉమా, మండల మహిళా అధ్యక్షురాలు నాగలక్ష్మి, చేర్యాల పట్టణ అధ్యక్షుడు మన్నె సత్య వర్ధన్, నాయకులు రాపాక బుచ్చిరెడ్డి, కర్రె వీరన్న, దాసరి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ అయిన ఉపాధ్యాయులను చివరి పని దినం రోజున విడుదల చేయాలి

## యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి



సిద్ధిపేట ప్రతినిధి , మేజర్ న్యూస్ : టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయం లో శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) 11వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి ఉద్యమ పతాకావిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో టీఎస్ యుటిఎఫ్ నిరంతరం ముందుండి పోరాటం చేస్తుందని చెప్పారు .ఎన్నో విజయాలను సాధించిందని అన్నారు.ఐక్య ఉద్యమాలకు నాంది పలికిందని, ఉద్యోగ- ఉపాధ్యాయ పెన్షనర్ల ఐక్య వేదిక ఏర్పాటులో కీలక పాత్ర పోషించి పీఆర్సీ సాధన కోసం ఉద్యమం చేసిందని, మెరుగైన వేతన స్కేలు కోసం ప్రయత్నించిందని గుర్తు చేశారు. పండిట్-పిఈటీల పోస్టుల అప్గ్రేడేషన్ కొరకు ,ఉపాధ్యాయులకు పదోన్నతులు, పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీల భర్తీ కోసం నిరంతరం పోరాటం చేస్తున్నదని అన్నారు.జీవో. 317 అమలులో జరిగిన లోటుపాట్లను సరి చేయడానికి ప్రభుత్వం ముందుకు హర్షించదగ్గ పరిణామం అని అన్నారు. బదిలీ అయినా ఉపాధ్యాయులను చివరి పని దినం రోజున విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ టీఎస్ యుటిఎఫ్ ఎన్నో పోరాటాలు చేసిందని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కృష్ణ, పూర్వపు జిల్లా అధ్యక్షులు నగేష్,జిల్లా కార్యదర్శులు కనకరాజు, గిరిబాబు, శివలింగనీ,జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్ కుమార్, శివుడు, తిరుపతి, గణేష్ రెడ్డి, యాదయ్య, గోవర్ధన్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని సలాక్ పూర్ గ్రామ శివారులో పేకాట స్థావరంపై శుక్రవారం రాత్రి సిద్దిపేట జిల్లా టాస్క్ ఫోర్స్ మద్దూర్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. మద్దూర్ ఎస్సై షేక్ యూనుస్ అహ్మద్ అలీ తెలిపిన వివరాల ప్రకారం సలాక్ పూర్ గ్రామ శివారులోని ఓ పశువుల కొట్టంలో కొంతమంది వ్యక్తులు పేకాట అడుతున్నారని నమ్మదగిన వ్యక్తులు ఇచ్చిన సమాచారం మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు సిబ్బంది స్థానిక పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 70 వేల రూపాయల నగదు ఆరు సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే కాసు ఇన్నారెడ్డి, విరుపాక మహేందర్ రెడ్డి,ఇన్నం దినేష్, రంజిత్ రెడ్డి, మామిడి గోపికృష్ణ, దేవి భూపాల్ అనే ఆరుగురు వ్యక్తులు పోలీసులు అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలు ఇండ్ల వద్ద పేకాట ఆడే వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు అందించాలని సూచించారు. పేకాట జూదం ఆడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సోలక్పల్లిలో బిజెపి ఇంటింటి ప్రచారం



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం సోలక్పల్లి గ్రామంలో బిజెపి ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావుకు మద్దతుగా మండల పార్టీ అధ్యక్షుడు కొత్త కాపు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం బిజెపి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను కలిసి సమగ్ర అభివృద్ధికి బిజెపి కమలం గుర్తుకే ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. వికసిత భారత్ అభివృద్ధికి మోడీ సర్కార్ను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ బిజెపి యువకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వహించిన డాక్టర్ ప్రశాంత్ బెంజిమెన్ జన్మదిన వేడుకలు


## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాయికోడ్ మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎసయ్య



రాయి కోడ్, సూర్య మేజర్ న్యూస్ బెతిస్తా ప్రార్థన మందిరం వ్యవస్థాపకులు డాక్టర్ ప్రశాంత్ బెంజిమెన్ గారి జన్మదిన వేడుకలు న్యాల్కల్ మండలంలోని బితేస్తా పరిశుద్ధాత్మ మినిస్ట్రీస్ ప్రార్థన మందిరం రేజింతల్ శివారులో గల క్రీస్తు పులిలోంక బెతేస్ద ప్రార్థన మందిరంలో శనివారం నాడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు నిర్వహించారు. ఇందులో భాగంగానే డాక్టర్ ప్రశాంత్ బెంజిమెన్ రాయికోడ్ మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎసయ్య జన్మదిన శభాకాంక్షలు తెలిపారు కేక్ కట్ చేసి తినిపించి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు మరియు శుభాకాంక్షలు తెలిపారు మరియు బెతిస్తా ప్రార్థన మందిరం కుటుంబ సభ్యులు కూడా డాక్టర్ ప్రశాంత్ బెంజిమెన్ గారికి కేక్ కట్ చేసి తినిపించి శాలువలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో బంధువులు స్నేహితులు బేతిస్తా ప్రార్థన మందిరం కుటుంబ సభ్యులు ఈ యొక్క వేడుకలో పాల్గొని నిండు నూరేళ్లు చల్లగా జీవించాలని దీవించారు.

# కారుకు కలిసొచ్చేనా..?

-కెసిఆర్ సొంత జిల్లాలోని బిఆర్ఎస్ కు ఎదురుగాలి
-కారు దిగుతున్న నేతలు
-గులాబీ పార్టీకి తలనొప్పిగా మారిన నాయకుల వ్యవహారాలు
-వెంకట్ రామ్ రెడ్డి పై వ్యతిరేక పవనాలు
-టికెట్ కేటాయింపు పై నాయకుల అసంతృప్తి
-ముంపుబాధితులను ఎలా మెప్పిస్తారో
-కీలకం కానున్న ముంపు బాధితుల ఓట్లు
-వెంకట్ రామిరెడ్డి కి అనేక సవాళ్లు...?



జగదేవపూర్,మేజర్ న్యూస్ : పరపతి వెంకటరామరెడ్డి ఈ.. పేరు ఉమ్మడి మెదక్ జిల్లాకు సుపరిచితమే సంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ గా సిద్దిపేట జిల్లా కలెక్టర్గా విధులను నిర్వహించి తనదైన శైలిలో వ్యవహరించిన వ్యక్తి ఈయన.. గులాబీ బాస్ కు కెసిఆర్ కు అనుగుడిగా ఉంటూనే అధికారి పనిచేస్తూ అనవుగా.. అనుచరుడు అంటూ ఓ.. దశలో పేరు సంపాదించుకున్న వ్యక్తి.. పేరు సంపాదించుకుని వార్తల్లోకి ఎక్కిన వ్యక్తి ....దీనికి తోడుగా విమర్శల పర్వంలోను ప్రథమ స్థానంలో ఉన్నాడు... కొండపోచమ్మ ,మల్లన్న సాగర్ ప్రాజెక్టుల నిర్మాణ అంశంలో ప్రజల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తూ ప్రభుత్వానికి... అనుకూలంగా పని చేసి వారిని నిర్బంధంగా గ్రామాలు ఖాళీ చేయించాడని అపవాదులు అతనికి సొంతం... కలెక్టర్ గా పనిచేస్తూనే స్వచ్ఛంద పదవి విరమణ పొంది ఎమ్మెల్సీ... గా బాధ్యతలు చేపట్టి రాజకీయ తీరేంగీకమ్ చేసిన వెంకట్ రామారెడ్డి ప్రస్తుతం మెదక్ పార్లమెంటు స్తానం నుండి గులాబీ పార్టీ అభ్యర్థిగా బరిలో దిగుతుండడంతో మళ్ళీ... వార్తల్లోకి ...ఎక్కాడు వెంకట్ రామి రెడ్డి... రాష్ట్రంలో బి ఆర్ ఎస్ పార్టీ అధికారం కోల్పోవడంతో గులాబీ పార్టీలో రోజుకో నాయకుడు చొప్పున కారు దిగుతుండడంతో గులాబీ పార్టీ స్థితి రాష్టంలో దీనంగా... తయారవగా ఇలాంటి దశలో వెంకట రామి రెడ్డి ఎంపీ గా పోటీ చేయడం ఒకరకంగా సాహసమే అని.. చెప్పుకోవచ్చు అంటూ రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. వెంకట రామిరెడ్డి సిద్దిపేట జిల్లా కలెక్టర్ గా పనిచేస్తూ తనదైన శైలిలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి అనుచరుడుగా ఉంటూనే తనదైన శైలిలో పావులు కదిపినా వ్యక్తి. జిల్లా కలెక్టర్ గా ఉన్నా వ్యవధిలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నీటి ఎద్దడి ఉండకూడని సదుద్దేశంతో మల్లన్న సాగర్ రిజర్వాయర్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ మల్లన్న సాగర్ ,కొండపోచమ్మ రిజర్వాయర్ కోసం ఏకంగా గ్రామాలను ఎంచుకోగా వారిని మెప్పించడానికి వారి అన్ని రకాల సదుపాయాల ను సమకూర్చుతామని వారికి హామీలిచ్చి నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. వారు ఎంతకి వినకపోవడంతో వెంకట్ రామిరెడ్డికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బాధ్యతలు. అప్పజెప్పగా వారు బాధ్యతలు తీసుకుని వారిని ఇండ్లను ఖాళీ చేయించే పనిలో పడగా వారు చేయక పోవడంతో రాత్రికి, రాత్రికి వారి కుటుంబాలను వందలాదిమంది పోలీసు బలగాలను దింపి వారిపై లాఠీచార్జి లు చేయించి మరి వారిని ఇండ్లు ఖాళీ చేయించారు. అంతేకాకుండా కేసీఆర్ ఆదేశాలతో ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు ఓ జిల్లా కలెక్టర్ గా ఉన్న వ్యక్తి ...ఇక ఆయన గురించి చెప్పాలంటే ఆయన ఓ వ్యాపార వేత్త గా ఆయన కింగ్ మేకర్ గా చెప్పవచ్చు కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎలా నెగ్గుతారో ఒకపక్క కాంగ్రెస్ పార్టీ విపరీతంగా బలం పుంజుకుని ఉన్నది. మెదక్ పార్లమెంటు సంబంధించిన ప్రతీ అంశాన్ని మైనంపల్లి హనుమంతరావు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారూ హస్తం పార్టీ నుండి .ప్రస్తుతం దేశవ్యాప్తంగా మోడీ గాలి వీస్తుంది.... అప్ కీ బార్ చార్సో బార్...అనే నిదానంతో భారతీయ జనతా పార్టీ వికసిత్ భారత్ నినాదం చేస్తూ అప్ కీ బార్ చార్సోబర్ నినాదం అనే నినాదంతో ఇటు దేశంలో ప్రతీనియోజకవర్గంలో విపరీతంగా ప్రచారాలు చేస్తున్నారు .అంతేకాకుండా దిగ్గజ విమర్శకుడిగా ఎమ్మెల్యే గా, లాయర్ గా రాజకీయంలో తనదైన శైలిలో పావులుకదుపుతూ.. కింగ్ మేకర్గా... పెరుపొంది నటువంటి ...రఘునందన్ రావు... భారతీయ జనతా పార్టీ నుండి పోటీచేస్తుంటే కారు పార్టీ అభ్యర్థిని ప్రకటించింది అతను బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టినపుడు పరిచయాలు రాజకీయ నాయకులతో సత్సంబంధాలు ఉన్న అవి ఆయనకి కలిసివస్తాయా...? ఆయనకు గెలుపు అనేది అంత ఈజీ కాదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. వెంకట్ రామి రెడ్డికి చెమ టొద్దల్సిందే అనే భావం కనిపిస్తుంది .దుబ్బాక నియోజకవర్గ మల్లన్న సాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా సుమారు 14 గ్రామాల ప్రజలను ముప్పుతిప్పలు పెట్టి వారి పట్ల నిరంకుశత్వానీగా ప్రవర్తించిండు అలా చేయడంతో ప్రజలకు వారిపై ఉన్న వ్యతిరేక భావన ఉన్నది ఇప్పటికే మల్లన్న సాగర్ బూ నిర్వాసితులకు ఎలాంటి ప్యాకేజీలు కానీ పరిహారాలు అందక వాళ్లంతా రోడ్లపై ఏమి చేయాలో తెలియక అయోమయంలో ఉన్నారు. వారి వోట్లు ఆయనకు వేస్తారో లేదో అదొక మిలియన్ డాలర్ల ప్రశ్న ..మరో వై..పేమో కొండపోచమ్మ సాగర్ అంశంలో కూడా ఇలానే వ్యవహరించారు .వారు ప్రస్తుతం గజ్వేల్ ఆర్ అండ్ కాలనీలోనే తలదాచుకుంటున్నారు. వారి ఓట్లు కూడా వీరికి వేస్తారో లేదో వీరందరి ఓట్లు ఎలాచేజిక్కించుకుంటారన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న...? దుబ్బాకల కూడా పరిస్థితి నెలకొంది ఇక పోతే మెదక్ లో ప్రస్తుతం ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ తన క్యాడర్ ను గట్టిగా బలపర్చుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఒక వైపు బి ఆర్ ఎస్ పార్టీ వలసలతో డీలా పడుతుంటే మైనంపల్లి పల్లి రోహిత్ హస్తం పార్టీని బలోపేతం చేసే పనిలో ఉన్నారు. ఈ గడ్డు కాలంలో బి ఆర్ ఎస్ బలపరచిన మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ వెంకట్ రామిరెడ్డి పోటీచేస్తుండు ఆయనకు కలిసి వస్తదా ...? ఎంపీ అవుతాడా..? లేదా అనే భావన కలుగుతుంది. అంతేకాకుండా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న సమయంలో అధికారులకు కూడా సహకరించలేదనే విమర్శలు కూడా ఆయనపై ఉంది ఇలా వ్యవరించిన మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ వెంకట్ రామిరెడ్డి వీరందరి మనసులు ఒప్పిచ్చి ఎంపీ బరిలో పోటీ చేసి నెగ్గుతారో తగ్గుతారో వేచిచూడాల్సిందే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు .

## జేబులు కొల్ల గొడుతున్న వడ్డీ వ్యాపారి పై పోలీసుల కొరడా

మిరుదొడ్డి, మేజర్ న్యూస్ : ఉన్నతాధికారుల ఆదేశం మేరకు శనివారం రోజున మండల కేంద్రంలో ప్రైవేట్ ఫైనాన్స్ లో అధిక వడ్డీలు వసూలు చేస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు గున్నాల బిక్షపతి తండ్రి చంద్రయ్య వయస్సు 54 సంవత్సరాలు కులం మున్నూరు కాపు , వృత్తి వ్యవసాయం ఇంటిపై ఏస్ ఐ పరశురాం ఆకస్మికంగా రైడ్ చేయగా ఆఫీస్ లో 1,67,000 రూపాయలు,75 లోన్ దరఖాస్తులు,11 ప్రామిసరీ నోట్ బుక్స్, శ్రీ రాఘవేంద్ర ఫైనాన్స్ 6 నోట్ బుక్స్, శ్వేతా ఫైనాన్స్ 5 నోట్ బుక్ లు సీజ్ చేసి కేసు నమోదు చేసి,పరిశోధన ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా అధిక వడ్డీ వ్యాపారం నిర్వహిస్తే చట్ట రీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.అధిక వడ్డీ లకు ఆశ చూపుతూ ప్రజల జేబులను గుళ్ళ చేస్తే సహించేది లేదన్నారు.



## దైవ చింతనతో మానసిక ప్రశాంతత



అల్లాదుర్గం, మేజర్ న్యూస్: దైవ చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని శ్రీ గురు మదనానంద పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి అన్నారు. శనివారం అల్లాదుర్గం మండల పరిధిలోని రాంపూర్ గ్రామ శివారులో పునర్నిమితమైన శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ పున: ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గాన్ని సుస్థిరపరచుకోవాలని అన్నారు. ఆలయాలకు వచ్చినప్పుడే ఎంత భక్తితో ఉంటారో బయట కూడా అదే భక్తి మార్గంలో నడవాలని అన్నారు. సనాతన ధర్మాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఆదిశంకరుల నుండీ అనుసరించిన ఆదర్శమార్గంలోనే ధర్మాన్ని ఆచరించాలని కోరారు.



## మహనీయుల జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం

### : ఖేడ్ ఎస్సై విద్య చరణ్ రెడ్డి



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సామాజిక ఉద్యమ సేవ బ్లడ్ బ్లడ్ డొనర్స్ కార్యకర్తల ఆద్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం నా:ఖేడ్ ఎస్సై విద్య చరన్ రెడ్డి అన్నారు నారాయణఖేడ్ లో ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహనీయుల జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ శిబిరాన్ని వారు ప్రారంభించడం జరిగింది.మరియు రక్తదానం చేసిన సభ్యులకు సర్టిఫికెట్లు ఎస్సై విద్యాచరన్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదాన శిబిరాన్ని ఎర్పటు చేయడం చాల అభినందనీయమని అన్నరు ఈ కార్యక్రమంలో నా:ఖేడ్ సామాజిక ఉద్యమకారులు కొటారి నర్సింలు నా:ఖేడ్ బ్లడ్ డోనర్స్ వ్యవస్థాపకులు ముజాహెద్ చిస్తీ సామాజిక సేవ కర్త ఓం ప్రకాష్ అంబేద్కర్ యువజన సంఘం తాలూకా అధ్యక్షులు బి,కన్షిరాం అర్జున్ మహిళా సంఘాల ముఖ్య నాయకులు విణ కుమారి సత్యమ్మ శశికళ ఏఐటీయూసీ నాయకులు అనంద్ చిరంజీవి అశోక్ సామాజిక సంఘాల నాయకులు సంజివులు రాజ్ కుమార్ తూకరం మోహన్ దేవదాస్ పుండరికం బంగారాజు తదితరులు పాల్గొన్నారు

# గాంధీనగర్‌లో ఘనంగా వేణుగోపాల స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

## ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్ సౌత్ కాలనీ లోని శ్రీశ్రీశ్రీ భూలక్ష్మీ దేవి - శ్రీ గణపతి స్వామి - శ్రీ వేణుగోపాల స్వామి వార్ల ఆలయ 5వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలను పురస్కరించుకొని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి శనివారం ఆలయాన్ని సందర్శించి స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు కార్పోరేటర్‌ను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, గాంధీనగర్ కాలనీ అధ్యక్షులు సామంతుల మల్లారెడ్డి, బిజెపి నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కిషన్ రెడ్డిపై పార్టీ ఫిరాయింపులకు పాల్పడే దానం నాగేందర్ విమర్శలు సిగ్గుచేటు

## : బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతంరావు.



సోమాజిగూడ/మేజర్ న్యూస్: కేవలం ఎన్నికల సమయంలో ప్రత్యక్షమై... గెలిచిన తర్వాత ప్రజల తీర్పును అపహాస్యం చేస్తూ పార్టీల ఫిరాయింవులకు పాల్పడే దానం నాగేందర్ కు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారిపై విమర్శలు చేసే నైతిక అర్హత లేదు అని బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతంరావు ఘాటుగా స్పందించారు. నమ్మిన సిద్ధాంతం, కాషాయ జెండా కోసం పని చేసే కిషన్ రెడ్డి గారిపై దానం నాగేందర్ విమర్శలు సిగ్గుచేటు గా వుందని , అంబర్ పేటలో ఎన్నికల ప్రచారానికి వచ్చిన నాగేందర్ బీజేపీ కిషన్ రెడ్డి గారిపై చేసిన వ్యాఖ్యలు ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనం అని గౌతం రావు అన్నారు. పార్లమెంటులో ఆమోదించిన ఆర్టికల్ 370 రద్దు, సీఏఏ, ట్రిపుల్ తలాక్ రద్దు, మహిళా రిజర్వేషన్ బిల్లు చర్చ సందర్భంగా క్రియాశీల పాత్ర పోషించిన విషయం సికింద్రాబాద్ లోక్ సభ నియోజకవర్గ ప్రజలకు తెలుసనీ , వ్యక్తిగత స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం పార్టీలు మారే దానం నాగేందర్ విమర్శలు రాజకీయ దివాలాకోరుతనం, రాజకీయ అజ్ఞానానికి నిదర్శనం అన్నారు. ప్రజల సమస్యలు ఏనాడు పట్టించుకోకుండా విచ్చలవిడిగా అధికారాన్ని దుర్వినియోగం చేసి అక్రమాలకు, దాడులకు పాల్పడే వారికి ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో గట్టి గుణపాఠం చెప్పడం ఖాయమని, దానం నాగేందర్ చరిత్ర సికింద్రాబాద్ ప్రజలకు తెలుసునని, పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదనీ. ఇది తెలుసుకునే నాగేందర్ రాజకీయ దిగజారుడు తనానికి పాల్పడుతున్నారనీ డా . గౌతమ్ రావు ఆరోపించారు.

# హస్తం గూటికి చేరిన బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ వడ్ల నగాచారి

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మాజీ సర్పంచ్ వడ్ల నగాచారి బిఆర్ఎస్ పార్టీకి వీడ్కోలు చెప్పి, ఆదర్శవంతమైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన నిస్వార్ధ సేవ, వేగవంతమైన అభివృాఎద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ ఇన్చార్జి కొలన్ హన్మంత రెడ్డి అధ్యక్షతలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్.ఎం.సి కాంగ్రెస్ డివిజన్ ల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ ముఠాను అరెస్ట్ చేసిన మాదాపూర్ పోలీసులు



మాదాపూర్,మేజర్ న్యూస్ : ఐపీఎల్ సీజన్ వేళ బెట్టింగ్ నిర్వహిస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నా.. కొందమంది బుద్ధి మాత్రం మార్చుకోట్లేదు బెట్టింగ్ బాబులు చెలరేగిపోతు న్నారు. ఎక్కడ సందు దొరికితే అక్కడ దుకాణం పెడుతున్నారు. ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ ముఠాను శనివారం ఎస్ ఓ టి సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి దగ్గర నుంచి ఐదు స్మార్ట్ ఫోన్లు, నాలుగు బ్యాంక్ అకౌంట్లలో లక్షా 84వేల 398 నగదు స్వాధీనం చేసుకున్నారు. మాదాపూర్ ఎస్ ఓ టి టీం, గచ్చిబౌలి పీఎస్ పోలీసులు కలిసి విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం దాడులు నిర్వహించారు.గచ్చిబౌలి పరిధిలోని సిల్వర్ కీ ఓయో లాడ్జ్ రూం నెంబర్ 401పై రైడ్ చేసి ఇద్దరు బూకీలను మరో ముగ్గురు పంటర్లను అదువులోకి తీసుకున్నారు. వారు 666 ఆన్లైన్ బెట్టింగ్ యాప్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. బెట్టింగ్ నిర్వహిస్తున్న జీతు శర్మ, మాడిశెట్టి అజయ్ లు తప్పించుకున్నారు.- గచ్చిబౌలి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## తప్పిపోయిన బాలుడిని గంట వ్యవధిలో ఛేదించి

# తల్లిదండ్రుల వద్దకు చేర్చిన సైబరాబాద్ పోలీసులు

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : ఆడుకుంటూ ఇంటి వద్ద నుంచి తప్పిపోయిన బాలుడిని గంట వ్యవధిలో తిరిగి తల్లిదండ్రులకు అప్పగించిన సంఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాల ప్రకారం శనివారం మధ్యాహ్నం 1 గంటల సమయంలో మూడున్నర వయస్సు ఉన్న ఒక బాబు, హరీశ్వ కొండాపూర్ లోని ఇంటి నుండి బయటకు . వెళ్లి సమీపంలో వైట్ ఫీల్డ్ రోడ్డులో అయోమయంగా తిరుగుతుండగా, అదే సమయము లో అటుగా వెళుతున్న రాజశేఖర్ అనే వ్యక్తి బాలుడిని గమనించి వివరాలు అడగగా తాను తప్పిపోయానని వివరాలు సరిగ్గా చెప్పలేకపోయాడు. రోదిస్తున్న ఆ బాలుడిని మాదాపూర్ డిసిపి ఆఫీసుకు తీసుకు వెళ్లి అప్పగించారు.మాదాపూర్ డిసిపి డాక్టర్ జి వినీత్, ఐపీఎస్., సూచనల మేరకు.. మాదాపూర్ ఇన్ స్పెక్టర్ జి. మల్లేష్ మరియు సిబ్బంది తప్పిపోయిన బాలుడి తల్లితండ్రుల వివరాలు సేకరించి, గంట వ్యవధిలో బాలుడిని వారికి తల్లిదండ్రులకు అప్పగించారు. వెంటనే బాలుడిని, పోలీసుల దగ్గరకు చేర్చిన రాజశేఖర్ ని మాదాపూర్ డీసీపీ అభినదించారు.



# వనస్థలిపురం రంజాన్ వేడుకల్లో కొండల్‌రెడ్డి

## పండుగకు ఆహ్వానించిన కాంగ్రెస్ నాయకులు మక్సూద్ అలీ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃరంజాన్ పర్వదినం సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం మైనార్టీ సెల్ నాయకులు మక్సూద్ అలీ ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరుడు కొండల్‌రెడ్డి రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మక్సూద్ అలీ నివాసమైన వనస్థలిపురం డివిజన్ పరిధిలోని జహంగీర్‌నగర్ కాలనీకి విచ్చేసిన కొండల్‌రెడ్డి మక్సూద్ అలీ ఇచ్చిన విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మక్సూద్ అలీ కొండల్‌రెడ్డిని శాలువాతో సత్కరించారు. మక్సూద్‌అలీతో పాటు పెద్ద ఎత్తున చేరుకున్న ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన కొండల్‌రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో అన్ని వర్గాల ప్రజలు అన్నదమ్ముల్లా కలిసి ఉంటు పండుగలు జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. ఈ సంస్కృతి ఎల్లప్పుడు కొన సాగాలని ఆయన ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మక్సూద్ అలీ మాట్లాడుతూ పండుగను పురస్కరించుకొని ఆహ్వానించిన వెంటనే తన ఇంటికి వచ్చి పండుగ వేడుకల్లో పాల్గొనగం సంతోషదాయకంగా ఉందని ఆహ్వానం మేరకు వచ్చిన కాంగ్రెస్ నాయకులు కొండల్‌రెడ్డి, వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మాయాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం పెద్దలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు.

## వర్గల్ సరస్వతి అమ్మవారు దర్శనం మహా మహిమాన్వితంగా ఉంది

### డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: వర్గల్లో కొలువై ఉన్న శ్రీ విద్యా సరస్వతి అమ్మవారి దర్శనం మహా మహిమాన్వితంగా ఉందని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృాఎష్ణమోహన్ రావు అన్నారు అమ్మవారి ప్రసన్న వదనంతో దేదీప్యమానంగా దర్శనమిచ్చిందని ఆయన పేర్కొన్నారు. శనివారం నాడు ఆయన శ్రీ విద్యా సరస్వతి శనీశ్వర ఆలయాల ప్రాంగణమును సందర్శించారు. ఆలయ మేనేజర్ రఘు పవన్, దగ్గర ఉండి డాక్టర్ వకుళాభరణం చేత ప్రత్యేక పూజలు నిర్వహింప చేశారు ప్రాంగణంలో కొలువైయున్న సుబ్రహ్మణ్యస్వామి, శనీశ్వర ఆలయాలలో కూడా ఆయన పూజలు నిర్వహించారు.

# వైభవంగా రాములోరి పెళ్లికి పందిరి రాట



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మంచి ముహూర్తం చూసి పెళ్లి పనులకు శ్రీకారం చుట్టడానికి పందిరిరాట వేస్తారు. ఈ సందర్భంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా పెళ్లి జరగాలని శనివారం హరితవనం కాలనీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో డివిజన్ హరితోనం కాలనీలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో భాగంగా కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు సమక్షంలో పందిరి రాట కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు హరితవనం కాలనీ, కెఆర్సిఆర్ కాలనీ నుండి పెద్ద సంఖ్యలో మహిళలు హాజరై జయప్రదం చేసారు.

# చిలేమామిడి గ్రామంలో తాగునీటి కష్టాలు

ఝరాసంగం,మేజర్ న్యూస్:ఝరాసంగం మండలంలోని చిలేమామిడి గ్రామంలో ప్రజలు తాగునీటి కోసం నానా కష్టాలు పడుతున్నారు. ఈ గ్రామంలో అధిక జనాభా ఉన్నప్పటికీ అందుకు అనుగుణంగా తాగునీటి సరఫరా జరగకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు.ఇక్కడ రెండు ఓవర్ హెడ్ ట్యాంకులు ఉండగా అవి పూర్తిగా నిండడం లేదు. బోరు మోటర్, మిషన్ భగీరథ ద్వారా ఈ ఓవర్ హెడ్ ట్యాంకులను నీటితో నింపి ప్రజలకు సరఫరా చేస్తారు. అయితే వేసవి దరిమిలా బోర్ లో నీటి శాతం తగ్గిపోవడం తో పాటు మిషన్ భగీరథ నీళ్లు నిత్యం గ్రామానికి సరఫరా కాకపోవడంతో ప్రజల కష్టాలు మొదలయ్యాయి. ప్రస్తుతము సరఫరా చేస్తున్న నీళ్లు ప్రజలకు ఏమాత్రం సరిపోకపోవడంతో గ్రామంలోని పలు వార్డుల్లో ప్రజలు దాహంతో అలమటిస్తున్నారు.అప్పుడప్పుడు వచ్చే నీళ్ల కోసం నల్లల వద్ద మహిళలు బిందెలతో రాత్రి అనక పగలనక వేచి ఉండాల్సిన దుస్థితి ఏర్పడింది. గ్రామంలో ప్రజల అవసరానికి అనుగుణంగా సింగిల్ ఫేస్ బోరు మోటార్లు కూడా లేకపోవడం ప్రజలకు శాపంగా మారింది.



తాగునీటి సమస్య విషయమై అధికారులకు తెలియజేసిన పట్టించుకోవడంలేదని గ్రామానికి చెందిన పలువురు యువకులు విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి తమ గ్రామంలో ఏర్పడిన నీటి సమస్యను పరిష్కరించాలని చిలేమామిడి గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# సంఘం పేరుతో రాజకీయాలు చేయరాదు

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్. : కార్మికులకు కార్మిక సంఘం నాయకులకు రాజకీయాలతో అవసరం లేదని బీఎన్ఆర్ కే ఎస్ 14 రంగాల కార్మిక విభాగాల తోట్ల నర్సింలు, ప్రశాంత్ తెలిపారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో 14 రంగాల భవన నిర్మాణ కార్మిక సంఘాల అధ్యక్షులతో కలిసి వారు మాట్లాడారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీఎన్ఆర్ కేఎస్ జిల్లా అధ్యక్షులు శ్రీశైలం ఎంపీగా పోటీ చేస్తున్నట్లుగా తమ దృష్టికి వచ్చిందన్నారు. అలాగే ఆయన ఈనెల 14న సిద్దిపేట కొండమల్లయ్య గార్డెన్లో కార్మికులతో మీటింగ్ ఏర్పాటు చేసినట్లు తమకు తెలిసిందని, ఈ మీటింగ్ కు 14 రంగాల భవన నిర్మాణ రంగా కార్మికులు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. బి ఎన్ ఆర్ కే ఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం రాజకీయం చేయాలనుకుంటే చేయొచ్చు కానీ... దానికి తమ సంఘం పేరును వాడుకోకూడదని



తెలిపారు. గతంలో ఎన్నడు తమ సంఘాన్ని ఏ రాజకీయ పార్టీ వాడుకోలేదని గుర్తు చేశారు. తమ సంఘం పేరు చెప్పుకొని ఎంపీగా పోటీ చేయాలనుకుంటున్న శ్రీశైలం పై రాష్ట్ర కార్యవర్గం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు ఉప్పలి, ఎల్లయ్య, ఏం. శ్రీశైలం, ఎల్లం, అక్తర్, లక్ష్మయ్య, శ్రీనివాస్, కిషన్, రఫిక్, రాజు, మల్లేశం, పలువురు పాల్గొన్నారు.

# సస్పెండ్ ఉద్యోగుల ఉసురు హరీష్ రావుకు తగులుద్ధి..!

## –డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్

చిన్నకోడూర్, మేజర్ న్యూస్: సిద్దిపేటలో ఎన్నికల కోడ్ ఉల్లంగించి ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేసి.. 106మంది ఉద్యోగులను ఎన్నికల కమిషన్ సస్పెండ్ చేయడానికి కారణమైన ఏమ్మెల్యే హరీష్ రావుకు వారి కుటుంబాల ఉసురు తగులుతుందని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ అన్నారు.శనివారం కార్యకర్తలతో కలిసి ఆయన మాట్లాడారు. ఓట్లకోసం హరీష్ రావు ఉద్యోగుల జీవితాలను ఫణంగా పెట్టించి ఎన్నికల కోడ్ ఉండగా ఎలా సమావేశం పెడతారని.. అమాయకులైన చిరు ఉద్యోగులను బెదిరించి,ప్రలోభ పెట్టి,బలవంతంగా సమావేశానికి పిలిపించి సస్పెండ్ కు కారణమయ్యారన్నారు. 106 మంది ఉద్యోగుల సస్పెండ్ తో రాష్ట్రంలోనే సిద్దిపేట జిల్లాకు చెడ్డపేరు తెచ్చాడని..సస్పెండ్ కారణమైన హరీష్ రావు



బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు భారీ మెజారిటీ తో గెలుస్తాడని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో పార్టీ మండల అధ్యక్షుడు మీసం మహేందర్ యాదవ్, ఉపాధ్యక్షుడు సందబోయిన పర్శరాం,యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, నాయకులు ఏనుమట్ల శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 16న సంగారెడ్డి జిల్లా థర్డ్ దెన్ పల్లి వద్ద నిర్వహించే భారాస అధినేత కేసీఆర్ సభను విజయవంతం చేయాలని ఎంపీపీ జంగంశ్రీనివాస్, జడ్పీటీసీ సభ్యుడు విజయరామరాజు కోరారు. శనివారం రామోజీపల్లి, ఉత్తులూరు తదితర గ్రామాల్లో పర్యటించి కార్యకర్తలతో సమావేశమై మాట్లాడారు. గ్రామాల నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు, పార్టీ అభిమానులను సభకు తరలించేలా నాయకులు కృషి చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో నాయకులు సురేష్ గౌడ్, శంకర్ గౌడ్, సాయిలు, గోపాల్ గౌడ్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యా

## –డి. అంజయ్య మండల విద్యాధికారి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని ప్రభుత్వ రవీంద్ర మోడల్ ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కోహీర్ బెస్ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ప్రభుత్వ రవీంద్ర మోడల్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉత్తమ బోధన అందిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా బోధిస్తున్నారని మండల విద్యాధికారి డి.అంజయ్య తెలిపారు. విద్యార్థులకు చదవడం, వ్రాయడం,గణితం పరిశీలించడం జరిగింది. ప్రధానోపాధ్యాయురాలు కీర్తన, ఉపాధ్యాయులకు అభినందనలు, పేద విద్యార్థులకు ఉత్తమమైన విద్యను అందిస్తున్నారన్నారు. ఈనెల 15 నుంచి ఎస్.ఎ-2 పరీక్షలు ప్రారంభమవుతున్నాయి, విద్యార్థులను పరీక్షలు వ్రాయడానికి సిద్ధం చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఖదీర్,కీర్తన, సిఆర్పి రాజేశ్వర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ

## యూత్ ఆత్మీయ సమ్మేళనం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి లో నిర్వహించే సంగారెడ్డి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ యూత్ ఆత్మీయ సమ్మేళనానికి భారీ బైక్ ర్యాలీతో బయలుదేరి వెళ్లిన సదాశివపేట బిఆర్ఎస్ పార్టీ యువత నాయకులు. మెదక్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సంగారెడ్డి లో నిర్వహించే సంగారెడ్డి నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ యువత ఆత్మీయ సమ్మేళనానికి సదాశివపేట పట్టణ యువ నాయకులు కొత్తగొల్ల సోమశేఖర్, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఖామిల్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీతో సంగారెడ్డి కి బయలుదేరి వెళ్లడం జరిగింది.

# కొత్వాల్ కృష్ణారెడ్డి ఆద్వర్యంలో అన్నప్రసాద వితరణ



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయం లో శనివారం బొల్లారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొత్వాల్ కృష్ణారెడ్డి ఆద్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.సుమారు 500 వందల మందికి అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో కొత్వాల్ హరికృష్ణా రెడ్డి, కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, ఆలయ కమిటీ సిబ్బంది, పెద్ద ఎత్తున భక్తాదులు పాల్గొన్నారు.